# 'సముద్రుడు' ప్రీ రిలీజ్ ఈవెంట్

కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్, అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్ నారదాసి దర్శకత్వంలో బధావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ సముద్రుడు అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. హీరో సుమన్ ఈ సినిమాలో ఒక ముఖ్యపాత్రలో నటించారు. సుమన్ యాక్షన్ సీక్వెన్స్, సినిమాలో ఉండే కామెడీ కథానుగుణంగా ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దర్శకుడు వి.సముద్ర, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రెటరీ టి. ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. అలాగే చిత్ర యూనిట్ సభ్యులు, సుమన్, కో ప్రొడ్యూసర్ జ్ఞానేశ్వర్, సోములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యకారుల జీవితాలను ప్రతిబింబిస్తూ రూపొందించిన చిత్రమిది. ఈ సందర్భంగా ఈ సినిమాకి సంబంధించిన ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సముద్ర మాట్లాడుతూ, సముద్రుడు టైటిల్ దర్శకుడు నగేష్ నన్ను చూసి పెట్టడం జరిగింది. రమాకాంత్ మంచి హీరోఅవుతాడని తారకరత్న ఎప్పుడో చెప్పారు. ఈ మాటని నిజం చేస్తూ ఈ రోజు రమాకాంత్ హీరోగా సినిమా రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. టి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, మొదటి సినిమానే మైథాలజికల్ సినిమా దర్శకుడు నగేష్. ఇది ఇతనికి 12వ సినిమా. అదేవిధంగా తన స్నేహితుడు దర్శకుడు సముద్ర తనకే సపోర్టుగా ఉండటం మంచి విషయం. దర్శకుడు దర్శకత్వం ఒకటే కాకుండా 24 శాఖల పైన పట్టు సాధించి నిర్మాతకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా ప్రమోషన్స్ డిస్ట్రిబ్యూషన్ అన్ని చూసుకున్న వ్యక్తి నగేష్ అన్నారు. నటుడు శ్రవణ్ మాట్లాడుతూ, సముద్రుడు సినిమా నా హృదయానికి హత్తుకున్న సినిమా. చాలా కష్టపడి సినిమాని తీసాం. సముద్రంపైన జాలర్ల జీవితాన్ని చూపిస్తూ ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ వస్తున్న మంచి సినిమా. ఖచ్చితంగా ఈసినిమా దర్శకుడికి, నిర్మాతకి మంచి పేరు, డబ్బు తెచ్చిపెట్టాలని



అదే విధంగా హీరో రామాకాంత్ పెద్దస్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరకుంటున్నాను. నటులు రామరాజు మాట్లాడుతూ, సముద్రుడు టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్. ఈసినిమాలో ఒక మంచిపాత్రలో నటించాను. ఖచ్చితంగా ఈసినిమా ప్రేక్షకులందరికీ ఆశిస్తున్నాను అన్నారు. నిర్మాత కీర్తన మాట్లాడుతూ, మా ఈ సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన దర్శకుడు వి. సముద్రకి టి.ప్రసన్నకుమార్‌కి హీరో సుమన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. దర్శకుడు నగేష్, హీరో రమాకాంత్, అవంతిక, భానుశ్రీ ఇలా ఈ సినిమాలో నటించి సపోర్ట్ చేసిన నటీనటులందరికీ కృతజ్ఞతలు అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, మీకు నేను హీరో సుమన్ తెలిసిన వ్యక్తి మా అన్న రామరాజు. చెన్నైలో ఉన్నప్పుడు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని నటుడినయ్యాను. మొట్టమొదట చెన్నైనుంచి హైదరాబాద్‌కు వచ్చి ఇండస్ట్రీ నుంచి సెటిల్‌అయిన వ్యకిని నేను. ఎన్నో కష్టాలు అధిగమించి హైదరాబాద్‌లో తెలుగుఇండస్ట్రీలో సెటిల్‌అయ్యాను. అదేవిధంగా నగేష్ ఫస్ట్ మైథాలజికల్ తీసి బ్రహ్మ,విష్ణు,శివుడు క్యారెక్టర్లతో సినిమాను దర్శకత్వం వహించిన వ్యక్తి.

# 'ఝాన్సీ ఐపిఎస్' ట్రైలర్ లాంచ్



లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురు ప్రసాద్ దర్శకత్వంలో తమిళ, కన్నడ భాషల్లో విడుదలైన ఘన విజయాన్ని సాధించిన ఝాన్సీ ఐపిఎస్ చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేశారు. ఈ చిత్రం తెలుగు హక్కులు ఆర్‌కె ఫిలిమ్స్ అధినేత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ సొంతం చేసుకున్నారు. అ సందర్భంగా చిత్ర నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడే యోధురాలు. ఫైట్ మాస్టర్ థ్రిల్లర్ మంజు కంపోజ్ చేసిన 8 ఫైట్స్ లక్ష్మీ రాయ్ కెరీర్‌లో మైలు రాయిగా నిలిచిపోతాయి. ఈ చిత్రానికి కూడా ఫైట్స్ హైలెట్‌గా నిలుస్తాయి. లక్ష్మీరాయ్ చేసిన మూడు క్యారెక్టర్స్ డిఫరెంట్ షేడ్స్‌లో ఉంటాయి. సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ రెండో వారంలో అత్యధిక థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, లక్ష్మీ రాయ్ ఎంతో టాలెంటెడ్ ఆర్టిస్ట్. ట్రైలర్ చూశాను. ఫైట్స్ అదరగొట్టారు. తమిళ, కన్నడ భాషల్లో ఈ చిత్రం సూపర్ హిట్ అయింది. ఇలాంటి చిత్రాలకు మంచి థియేటర్స్ దొరకాలి. ఈ చిత్రం తెలుగులో కూడా ఘన విజయం సాధించి రామకృష్ణ గౌడ్‌కి మంచి పేరు, డబ్బు రావాలని కోరుకుంటున్నాను అన్నారు. తెలుగు నిర్మాతల మండలి సెక్రెటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, విజయశాంతి నటించిన ప్రతిఘటన, ఇలాంటి సినిమాలకు ఇన్స్పిరేషన్. ప్రతిఘటన చిత్రం ఎలాంటి విజయాన్ని సాధించిందో, ఈ ఝాన్సీ ఐపిఎస్ చిత్రం కూడా ఘన విజయాన్ని సాధించాలని కోరుతున్నాను అన్నారు. ప్రముఖ డాన్సర్, నటి ఆక్స ఖాన్ మాట్లాడుతూ, గతంలో లేడీ ఓరియెంటెడ్ చిత్రాలు ఎన్నో వచ్చాయి. కానీ లక్ష్మీ రాయ్ నటించిన ఝాన్సీ ఐపిఎస్ చిత్రానికి ప్రత్యేకత ఉంది. మూడు పాత్రల్లో అద్భుతంగా నటించారు లక్ష్మీరాయ్. నటుడు జెవిఆర్ మాట్లాడుతూ, ఆర్కే ఫిల్మ్స్ పతాకంపై తెలుగులో విడుదల చేస్తున్న ఝాన్సీ ఐపిఎస్ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుంది. కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారు. ఈ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

# 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె' సీజన్ 4 తొలి ఎపిసోడ్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న బిగ్గెస్ట్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె సీజన్ 4 మొదటి ఎపిసోడ్‌లో ముఖ్య అతిథిగా కనిపించనున్నారు. ఈ ఎపిసోడ్ షూట్ కోసం



ముఖ్యమంత్రి చంద్రబాబు అన్‌స్టాపబుల్ సెట్స్‌కి విచ్చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి పుష్పగుచ్ఛం అందించి బాలకృష్ణ ఆహ్వానించారు. దీనికి సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి. తొలి ఎపిసోడ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, బాలకృష్ణ మధ్య అద్భుతమైన సంభాషణల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అక్టోబరు 25న అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బికె సీజన్4 ఫస్ట్ ఎపిసోడ్ ప్రసారం కానుంది. ఈ ఎక్సయిటింగ్ ఎపిసోడ్ కోసం ఆడియన్స్ గెట్ రెడీ.

# నవంబర్ 8న 'జితేందర్ రెడ్డి'

రాకేష్ వేర్రే టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జితేందర్ రెడ్డి. ఉయ్యాలా జంపాల, మజ్ను సినిమాలు తీసిన విరించి వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. 1980 కాలంలో జగిత్యాల చుట్టుపక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా 'జితేందర్ రెడ్డి'. ముదుగంటి క్రియేషన్స్‌పై ముదుగంటి రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. జితేందర్ రెడ్డి సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ట్రైలర్‌కు మిలియన్ పైగా వ్యూస్ రావటం విశేషం. అంతేకాకుండా, సినిమా టీజర్, గ్లిమ్స్, రెండు పాటలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కటం ఆసక్తికర అంశం. కాలేజీ రోజుల నుంచే ప్రజా సమస్యల కోసం పోరాడుతూ నక్సలైట్లతో జితేందర్ రెడ్డి చేసిన పోరాటాన్ని ఈ సినిమాలో చూపించారు. అంతేకాకుండా, ఆ తర్వాత అతను రాజకీయాల్లోకి రావటం, అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న సీనియర్‌తో మాట్లాడటం ట్రైలర్‌లో చూపించారు. ఇప్పటికే భారీ అంచనాలను మూటగట్టుకున్న ఈ చిత్రం నవంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుండటంతో చిత్ర వర్గాలు సినిమా విజయం మీదనమ్మకంగా ఉన్నాయి. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో వైశాలిరాజ్, రియాసుమన్, ఛత్రపతి శేఖర్, సుబ్బరాజు, రవిప్రకాష్. పలువురు ముఖ్య పాత్రలు పోషించారు. దర్శకుడు: విరించి వర్మ, నిర్మాత: ముదుగంటి రవీందర్ రెడ్డి, సహనిర్మాత: ఉమ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వాణిశ్రీ పొడుగు, ఛాయాగ్రాహకులు: వీఎస్ జ్ఞానశేఖర్, సంగీత దర్శకులు: గోపి సుందర్, ఎడిటర్: రామకృష్ణ అర్రం, పీఆర్: మధు విఆర్.





రాశి ఖన్నా నయా లుక్

# 'మట్కా' వింటేజ్ బ్రాండ్ న్యూ పోస్టర్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ మట్కా రిలీజ్‌కు రెడీగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. ఫస్ట్ సింగిల్ లే లే రాజా చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా మేకర్స్ మట్కా 25 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.



వరుణ్ తేజ్ బ్లాక్ అండ్ బ్లాక్ సూట్‌లో ఇంటెన్స్ అండ్ వింటేజ్ అవతార్‌లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మట్కా వరుణ్‌తేజ్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం జివి ప్రకాష్ కుమార్ అందించగా, ఎ కిషోర్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. తారాగణం: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, బ్యానర్లు: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్‌ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డివోపి: ఎ కిషోర్‌కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సిఇఒ: ఇవివి సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్, కాస్ట్యూమ్స్: కిలారి లక్ష్మి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా.

# 'తస్కరించుట' సినిమా ప్రారంభోత్సవం

సన్నీ హీరోగా పరిచయం అవుతున్న సినిమా తస్కరించుట. ఈ చిత్రాన్ని రెచెల్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నం.1 సినిమాగా ప్రొడ్యూసర్ షేక్ అఫ్రీన్ నిర్మిస్తున్నారు. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ కథతో దర్శకుడు శివప్రసాద్ చలువాది రూపొందిస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో తస్కరించుట సినిమా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో ఆకాష్ పూరి, ప్రొడ్యూసర్ బెల్లంకొండ సురేష్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ హీరో ఆకాష్ పూరి స్క్రిప్ట్ అందజేసి కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతరం మూవీ పోస్టర్ లాంచ్ చేశారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ సందర్భంగా "అతిథిగా వచ్చిన హీరో ఆకాష్ పూరి మాట్లాడుతూ, తస్కరించుట మూవీ టైటిల్ పోస్టర్ బాగుంది. హీరోగా పరిచయం అవుతున్న సన్నీకి కంగ్రాట్స్. మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. హీరో సన్నీ మాట్లాడుతూ, మా తస్కరించుట మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన హీరో ఆకాష్ పూరి గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేస్తున్నాం. క్రైమ్ కామెడీ జోనర్‌లో మూవీ ఉంటుంది. మీ అందరికీ నచ్చేలా సినిమా చేస్తాం అన్నారు. నిర్మాత షేక్ అఫ్రీన్ మాట్లాడుతూ, మా మూవీ తస్కరించుట గ్రాండ్‌గా లాంచ్ చేసుకోవటం హ్యాపీగా ఉంది. గెస్టులుగా వచ్చిన ఆకాష్ పూరి గారికి, బెల్లంకొండ సురేష్ గారికి మా ఎంటైర్ టీమ్ తరపున థ్యాంక్స్ చెబుతున్నాం. ఒక ఇంట్రెస్టింగ్ క్రైమ్ కామెడీ సినిమాతో త్వరలోనే మీ ముందుకు వస్తాం. మా సంస్థకు తస్కరించుట సినిమా మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. దర్శకుడు శివప్రసాద్ మాట్లాడుతూ, తస్కరించుట సినిమాను సరికొత్త క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందించబోతున్నాం. వచ్చే నెల 15వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. ఒక సరికొత్త ప్రెజెంటేషన్‌తో సినిమా చేయబోతున్నాం. పేరున్న ఆర్టిస్టులు మా మూవీలో నటించబోతున్నారు. వారి వివరాలు త్వరలో వెల్లడిస్తాం అన్నారు. నిర్మాత బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ- చిన్న చిత్రాలు ఆదరణ పొందాలి. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఆకాష్ పూరి ఈ ఓపెనింగ్‌కు రావటం సంతోషంగా ఉంది. తస్కరించుట సినిమాతో ఈ మూవీ టీమ్ ప్రేక్షకుల మనసుల్ని తస్కరించాలని కోరుకుంటున్నా అన్నారు.



నటీనటులు: సన్నీ, తదితరులు, టెక్నికల్ టీమ్: ఆర్ట్: కె.రాకేష్, ఎడిటింగ్: వెంకట్, సినిమాటోగ్రఫీ: అజయ్ ఎర్రగుంట్ల, మ్యూజిక్: రోహిత్, పీఆర్ఓ: బి.వీరబాబు, స్టోరీ స్క్రీన్‌ప్లే: పండు చరణ్, ప్రొడ్యూసర్: షేక్ అఫ్రీన్, డైరెక్టర్: శివప్రసాద్ చలువాది.

# 'ప్రభాస్'కు టోక్యో అభిమానుల అడ్వాన్స్ బర్త్‌డే విషెస్

రెబెల్ స్టార్ ప్రభాస్ ఎల్లలులేని ఛరిష్మాతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు. జపాన్‌లో ప్రభాస్‌ను ఇష్టపడే అభిమానుల సంఖ్య మరీ ఎక్కువ. ఈ నెల 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ముందుగానే ఆయనకు బర్త్ డే విశెష్ చెబుతూ సెలబ్రేషన్స్ చేసుకున్నారు జపాన్‌లోని టోక్యో రెబెల్ స్టార్ ఫ్యాన్స్. రాధే శ్యామ్ సినిమా ప్రత్యేక ప్రదర్శన చూసిన అనంతరం హ్యాపీ బర్త్ డే ప్రభాస్ అంటూ బ్యానర్స్ చూపిస్తూ ప్రభాస్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.




ప్రభాస్‌కు టోక్యో ఫ్యాన్స్ చేసిన బర్త్ డే సెలబ్రేషన్స్ విడియోస్, ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు ప్రభాస్ పుట్టిన రోజు సందడి ఆల్రెడీ మొదలైంది. అటు ఆయన సూపర్ హిట్ సినిమాల రీ రిలీజ్‌లు, కొత్త సినిమాల అప్‌డేట్స్ సిద్ధమవుతున్నాయి. అభిమానులు ఈ స్పెషల్ డేను ఘనంగా సెలబ్రేట్ చేసుకోవడానికి సంతోషంగా సన్నద్ధమవుతున్నారు.

# అందరికి నచ్చే మూవీ 'రహస్యం ఇదం జగత్'

ఇటీవల తమ ప్రమోషన్ కంటెంట్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సైన్స్‌ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకులను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయని ఈ చిత్రం ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవుతోంది. మన పురాణాలు, ఇతి హాసాల గురించి.. శ్రీచక్రం గురించి చర్చిస్తూ ఓ కొత్త అనుభూతి కలిగించడానికి రాబోతోన్న చిత్రం రహస్యం ఇదం జగత్. నవంబర్ 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం టీజర్ అమెరికాలోని డల్లాస్ విడుదల చేశారు. ఆ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో కోమల్ భరద్వాజ్ మాట్లాడుతూ, సైన్స్‌ఫిక్షన్ మైథాలాజికల్ అంశాలు జోడించిన నేటితరం ప్రేక్షకుల మెప్పు పొందే విధంగా రూపొందించాం. తప్పకుండా ఈ చిత్రం సరికొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని చెప్పగలనని అన్నారు. హీరోయిన్ మానస మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన కోమల్‌కి థాంక్స్. అమెరికా ఫుల్‌టైమ్ పనిచేస్తూ సినిమా పట్ల ఫాషన్ వున్న యూఎస్‌లో వున్న వాళ్లకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. అందరూ ఎంతో తపనతో చేసిన సినిమా ఇది. తప్పకుండా మీరందరూ సినిమాను ఎంజాయ్ చేస్తారనే నమ్మకం వుంది అన్నారు. మరో కథానాయకి స్రవంతి మాట్లాడుతూ, ఓ మంచి సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నందుకు నాకు ఆనందంగా వుంది. యూఎస్‌లో వుండే నేను ఈ రోజు మీ ముందు వున్నానంటే దర్శకుడు ఇచ్చిన ఈ గొప్ప అవకాశమే కారణం. టీజర్ అందరికీ నచ్చింది తప్పకుండా సినిమాని కూడా ఆదరిస్తారని నమ్మకం వుందని అన్నారు. గీత రచయిత రమేష్ మాట్లాడుతూ, కోమల్ మంచి అభిరుచి గల దర్శకుడు. టీజర్ చూడగానే ఇదొక సమ్‌థింగ్ డిఫరెంట్ సినిమాలా అనిపించింది. ఈ చిత్రంలో ఓ మంచి పాట రాశానుని తెలిపారు. సంగీత దర్శకుడు గ్యానీ మాట్లాడుతూ, రహస్య ఇదం జగత్ వన్ ఇయర్ బ్యాక్ స్టాట్ చేశాం. వెరీ బిగ్‌థింక్ తప్పకుండా ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుందని అన్నారు.



తారాగణం: రాకేష్ గలేభే, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం, కార్తీక్ కందాల, శివకుమార్ జూటూరి, ఆది నాయుడు, ఏబెల్‌కో సెంటినో, టామ్ అవిలా, లాస్య రవినూతల తదితరులు.

